క్లుప్తంగా

మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు

శాంతిపురం : ఏపీ మోడల్ స్కూలులో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ లత తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన వారు ఈ నెల 22 నుంచి జూన్ 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో 40 సీట్లు చొప్పున అందుబాటులో ఉన్నట్లు వివరించారు. మోడల్ స్కూల్‌లో పదోతరగతి చదివిన వారు కూడా విధిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని వెల్లడించారు.

నేటి నుంచి 'గడప గడపకు'

రామకుప్పం: మండలంలోని ఉన్సిగానిపల్లె పంచాయతీ పరిధిలో ఆదివారం నుంచి నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్సీ భరత్ పాల్గొననున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రాధాకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉన్సిగానిపల్లి, ఆనిగానూరు, గూలిపల్లె, పెద్దగానూరు, గోవిందపల్లె, జోకుపల్లె, మొరవ ఇండ్లు, లింగాపురం గ్రామాల్లో రెండు రోజుల పాటు ఇంటింటి వెళ్లనున్నట్లు వివరించారు. అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకావాలని స్పష్టం చేశారు.

పలమనేరులో 'సర్వీస్ సెంటర్'



సర్వీస్ సెంటర్ ప్రారంభిస్తున్న సీఐ చంద్రశేఖర్

పలమనేరు : పట్టణంలోని దోరణాల చెంగన్న వీధిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సర్వీస్ సెంటర్‌ను సీఐ చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ మాజీ నేత సోమచంద్రారెడ్డి ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ఉన్నతమైన ఆలోచనతో సేవా కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం 1998 బ్యాచ్ డీఎస్సీ టీచర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాతికేళ్ల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు రోషన్ అలీ, కుమార్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నేత నల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు టీకే షణ్ముగం, కృష్ణమూర్తి రెడ్డి, కౌన్సిలర్ కుమార్, మూర్తి, జైపాల్ రెడ్డి, తాజుద్దీన్ పాల్గొన్నారు.

కురుబల సంబరం



నినాదాలు చేస్తున్న కురుబ సంఘ నేతలు

పలమనేరు : కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని కురుబ కులస్తులు శనివారం స్థానిక ఏటీఎం సర్కిల్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. సంఘం నేతలు సుబ్రమణ్యం గౌడ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సోమశేఖర్‌గౌడ, సురేష్, వెంకటేష్ గౌడ, గోవిందప్ప పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని పలు వైన్ షాపులను శనివారం చిత్తూరు మద్యం డిపో సబ్‌ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి శనివారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వెరిఫికేషన్ ఆఫీసర్లు నాగరాజు, లోకనాథం పాల్గొన్నారు.

24న మండల మీట్

పలమనేరు : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రోజా అధ్యక్షతన ఈ నెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విద్యాసాగర్ శనివారం తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కో–ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ నేత మృతి

రామకుప్పం: కుప్పం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పళని శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. గతంలో ఆయన పలు ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారు. పళని మృతికి ఎమ్మార్పీఎస్ నేతలు సంతాపం తెలిపారు.

ముగిసిన అంత్యక్రియలు

చౌడేపల్లె : పెద్దకొండామర్రిలో సంపులోని విషవాయువు పీల్చి మృతి చెందిన ముగ్గురికీ శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. బంగి రవి, తలారి వెంకటరమణ, గుర్రం కొండ మునిరాజా మృతదేహాలకు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామానికి సమీపంలోని గొడుగుకుంటలో అంతిమ సంస్కారాలు జరిపించారు.

గాలివాన బీభత్సం

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం గాలివానకు బీభత్సం సృష్టించింది. దేవళంపేట లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. పలు తోటల్లో మామిడికాయలు నేలరాలాయి.

అన్నదానం

పలమనేరు : పట్టణంలో శనివారం జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అన్నదానం చేపట్టారు. తమ అభిమాన నటుడి పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఫ్రూట్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

● సల్లాపురెమ్మకు పుష్పపల్లకి



బైరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలోని సల్లాపురెమ్మ జాతరలో భాగంగా శుక్రవారం రాత్రి అమ్మవారికి పుష్పపల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. సుగంధ సుమాలు, విద్యుద్దీపాలతో అలంకరించిన పల్లకిపై సల్లాపురెమ్మను కొలువుదీర్చారు. మంగళవాయిద్యాలు, పండరి భజనల నడుమ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. రాజంపేట పార్టీ పరిశీలకుడు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప తదితరులు అమ్మవారిని సేవించుకున్నారు. - బైరెడ్డిపల్లె



హోమ పూజలకు ముస్తాబు

● జీర్ణోద్ధరణ పరిపూర్ణం

అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శనివారం ముగింపు పలికారు. విమాన గోపుర కలశ మహాసంప్రోక్షణ ప్రారంభించారు. అర్చకుడు రాజశేఖర దీక్షితులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంగళవాయిద్యాల నడుమ కలశాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, మాజీ ఎంపీపీలు రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, సర్పంచ్ వరుణ్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజా, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కల్యాణ్, నేతలు కేవీ రాజన్న, చెన్నరాజశెట్టి, నాగరాజా, జీవన్ ప్రకాష్, చందు, మంజునాథ్, మహేష్‌బాబు పాల్గొన్నారు. - చౌడేపల్లె



కలశాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న గ్రామస్తులు

వలంటీర్లకు వందనం..
అందరికీ ఆహ్వానం

గ్రామస్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చారు. ముఖ్యంగా వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల చెంతకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. ఉత్తమ సేవలందించిన వలంటీర్లను విశిష్ట పురస్కారాలతో ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందించనున్నారు. సదుంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

- విశిష్ట సేవలకు పురస్కారం
- మంత్రి పెద్దిరెడ్డి చేతులమీదుగా ప్రదానం
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



సదుం: సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు

సదుం : మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొననున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో జరగన్ను కార్యక్రమంలో పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలకు చెందిన వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తారని వెల్లడించారు.

సభా ప్రాంగణంలో ఏర్పాట్ల పరిశీలన

స్థానిక ఎర్రాతివారిపల్లె మార్గంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పార్టీ నేతలు, అధికారులు పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వలంటీర్లు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. వారి సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పురస్కారాలను అందిస్తున్నట్టు చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సదుం, సోమల సచివాలయాల కన్వీనర్లు ప్రకాష్‌రెడ్డి, మధు, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, పాపిరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



చౌడేపల్లె: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు

చౌడేపల్లె : మంత్రి పెద్దిరెడ్డి పర్యటనపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు సమావేశం నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది విధిగా ఉదయం 9 గంటలకు సభా ప్రాంగణం వద్దకు చేరుకోవాలని సూచించారు. సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ అంజిబాబు, పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూరమణ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కల్యాణ్, సర్పంచ్‌లు వరుణ్, కృష్ణారెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ సాధిక్ పాల్గొన్నారు.



సోమల: కార్యదర్శులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ నాగరాజా

సోమల: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీఓ నాగరాజ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని వలంటీర్లందరూ తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎస్ఏ గఫూర్ సాహెబ్ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): సదుంలో నిర్వహించనున్న వలంటీర్ల సత్కార సభకు ప్రజాప్రతినిధులు , అధికారులు హాజరుకావాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ సూచించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా వలంటీర్లకు సన్మానం జరుగుతుందన్నారు. సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారాం, నాథమునిరెడ్డి, ఎంపీడీఓ సుగుణమ్మ పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల కోసమే 'ఈ-శ్రామ్'



మాట్లాడుతున్న ఎంపీడీఓ విద్యాసాగర్, అసిస్టెంట్ కమిషనర్ ఓంకార్‌రావు

పలమనేరు : అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకే ప్రభుత్వం ఈ–శ్రామ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎంపీడీఓ విద్యాసాగర్ తెలిపారు. శనివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఈ–శ్రామ్ పోర్టల్ సేవలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పోర్టల్‌లో నమోదు చేసుకున్న అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నంబరు వస్తుందన్నారు. ఈ కార్డు ద్వారా సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని వెల్లడించారు. కార్మికుడికి రూ.2లక్షల ప్రమాద బీమా, అంగ వైకల్యానికి గురయినా బీమా వర్తిస్తుందన్నారు. కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఓంకార్‌రావు మాట్లాడుతూ 16 నుంచి 59 ఏళ్ల లోపు వ్యవసాయ, అనుబంధ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పాడి పరిశ్రమ, మత్స్యకారులు తదితరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పుంగనూరు లేబర్ ఆఫీసర్ బాబు, ఏపీఎం మొగిలీశ్వర్, ఏట రాజేష్ పాల్గొన్నారు.

కుప్పం చేరిన 'సంకల్పం'



మోపెడ్‌పై యాత్ర చేస్తున్న రాజు

శాంతిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాబోయే సార్వత్రి ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ అధికారం చేపట్టాలని ఆకాంక్షిస్తూ ఓ అభిమాని తలపెట్టిన సంకల్ప యాత్రం శనివారం కుప్పం నియోజకవర్గానికి చేరింది. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని అన్నవరం గ్రామానికి చెందిన అడవికొట్టు రాజు(54) రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు తన ద్విచక్రవాహనంపై పర్యటిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న తమ ఆరాధ్య నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో యాత్ర చేపట్టినట్లు రాజు వెల్లడించారు. మండుతున్న ఎండ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా లెక్కచేయకుండా ఐదు పదులు దాటిన వయసులో ఆయన జాతీయ రహదారిపై శాంతిపురం మీదుగా కుప్పం వెళ్లారు.

సేవా పురస్కారాలకు వలంటీర్ల ఎంపిక



వరలక్ష్మి (సేవావజ్ర)



ప్రభుకుమార్ (సేవావజ్ర)

రొంపిచెర్ల: మండలంలో ఉత్తమ సేవలందించిన 158 మంది వలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ రాజేంద్ర తెలిపారు. నియోజకవర్గం స్థాయిలో సేవా వజ్ర అవార్డుకు బొమ్మయ్యగారిపల్లెకు చెందిన ప్రభుకుమార్, గానుగచింతకు చెందిన వరలక్ష్మీ ఎంపికయ్యారని, వారికి రూ.30 వేలు నగదుతోపాటు సర్టిఫికెట్, మెడల్‌ను అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే సేవా రత్న అవార్డుకు బండకిందపల్లెకు చెందిన చాంద్‌బాషా, బొమ్మయ్యగారిపల్లెకు చెందిన హరికుమార్, గానుగచింతకు చెందిన శ్రీధర్‌నాయుడు, పెద్దమల్లెలకు చెందిన నీలకంఠ, రొంపిచెర్లకు చెందిన ఇలియాజ్‌బాషా ఎంపికయ్యారని చెప్పారు. వీరికి రూ.20 వేలు వంతున నగదు ఇస్తామని తెలిపారు. 151 మంది సేవా మిత్ర అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు. వీరికి రూ. 10 వేలు వంతున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సదుంలో ఐదుగురు..

సదుం: సేవారత్న పురస్కారానికి ఐదుగురు వలంటీర్లను ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. వీరిలో ఎర్రాతివారిపల్లె–శ్రీదేవి, నడిగడ్డ–శిరీష, అమ్మగారిపల్లె–మణికాంత, ఊటుపల్లె–గురుమూర్తి, కంభంవారిపల్లె–హరిబాబు ఉన్నట్టు వివరించారుఅలాగే మరో 172 మంది వలంటీరు సేవా మిత్రకు ఎంపికైనట్లు వెల్లడించారు.

● ఘనంగా గంగమ్మ జాతర



పట్టణంలో గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం పట్టనంలో ముత్తు మారెమ్మ ఊరేగింపు చేపట్టారు. ఆలయం నుంచి నేతాజీరోడ్డు, ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్‌లో అమ్మవారికి గ్రామోత్సవం జరిపించారు. బస్టాండు ప్రాంగణంలో నిర్వహించిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. -కుప్పం

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, యువతలో ఐకమత్యం పెంపొందుతుందని ఎంపీపీ యువరాజు తెలిపారు. శనివారం మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ నడిపేపల్లెలో నిర్వహిస్తున్న వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ యువతను ఉత్సహపరిచే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడంలో వైఎస్సార్‌సీపీ మొదటి స్థానంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మిరెడ్డి, సర్పంచ్ దామోదరం, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్ రాధాకృష్ణారెడ్డి, డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సేటు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న సురేంద్రనాథరెడ్డి, మురళీధర్

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి జారీ అయిన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ మాట్లాడుతూ మండలంలో ఏడుగురికి మొత్తం రూ.6.40 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. చెరువు ముందరపల్లెకు చెందిన రాజేశ్వరనాయుడుకు రూ.లక్ష, కల్లూరుకు చెందిన హసన్‌సాహెబ్‌కు రూ.26వేలు, తురకపేటకు చెందిన ఖాదర్‌వలీకి రూ.20వేలు, రామిరెడ్డిగారిపల్లెకు చెందిన మహితకు రూ.34వేలు, కురవపల్లెకు చెందిన చంద్రకళకు రూ.3లక్షలు, ఎల్లంకివారిపల్లెకు చెందిన కుమారికి రూ.40వేలు, కల్లూరుచెందిన హేమకుమార్ ఆచారికిరూ.1.20లక్షలు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారాం, ఎంపీటీసీ సభ్యులు పోకల చంద్ర, నాథమునిరెడ్డి, మునిరత్నం, వెంకటేశ్, ప్రసాద్, దామోదర్, ప్రభాకర్, శ్రీనివాసులు, గంగయ్య, నరసింహులు, చెంగల్రాయులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవుల మృతి

పెద్దపంజాణి/గుడుపల్లె: పెద్దపంజాణి, గుడుపల్లె మండలాల్లో శనివారం పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందాయి. నాగిరెడ్డిపల్లిలో పి.వెంకటప్ప పాడి పశువులు మేపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మేత కోసం సమీపంలోని వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లాడు. మధ్యాహ్నం పాడి పశువు సమీపంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఆవు విలువ రూ.50 వేలని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు. అలాగే ఉుద్దబదినవాడ గ్రామంలో యల్లప్పకు పొలం వద్ద చెట్టు కింద పాడి ఆవు కట్టి ఉంచాడు. ఎదుగు ఆవు ఉన్న చెట్టు సమీపంలో పడింది. ఈ ఘటనలో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

ఐఐటీకి అర్హత పొందడమే లక్ష్యం



చరణ్‌దీప్

కుప్పం : ఐఐటీకి అర్హత పొందడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పాలిసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన చరణ్ దీప్ తెలిపాడు. పాలిసెట్ ఫలితాల్లో 105 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 581 ర్యాంకును పట్టణం వజ్రవేలుశెట్టి వీధికి చెందిన శ్రీనివాసులు, హేమావతి కుమారుడు చరణ్‌దీప్ సాధించాడు. విద్యార్థికి పాలిటెక్నిక్ అధ్యాపకుల బృందం అభినందనలు తెలిపింది.

పట్టు రైతుల నిరసన

పలమనేరు : పట్టు పరిశ్రమశాఖ చెల్లించాల్సిన ఇన్‌సెంటివ్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుగూ శనివారం పట్టణంలోని పట్టుగూళ్ల కేంద్రం ఎదుట రైతులు నిరసన తెలిపారు. కిలో పట్టుగూళ్లకు రూ.50 చొప్పున 19 ఏళ్లుగా ప్రోత్సాహకం చెల్లించేవారని, అయితే 2018 నుంచి మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క పలమనేరు పరిధిలోనే దాదాపు రూ.7కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే మల్బరీ షెడ్లు నిర్మించుకున్న వారికి బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందన్నారు. పట్టుశాఖ అధికారులు స్పందించడంలేదని ఆరోపించారు. రైతులు ఏడూరు గురుమూర్తి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గీతా పఠనం.. అందరికీ అవసరం

గంగవరం : హిందువుల పరమ పవిత్ర గ్రంథం భగవద్గీతను పఠించడం ప్రతి ఒక్కరికీ అవసరమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శనివారం మండలంలోని కీలపట్ల గ్రామంలో భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రాసిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్, బాలాజీ, హేమంత్, వాణిశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తం

పుంగనూరు : పశువులకు వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ జేడీ ప్రభాకర్ తెలిపారు. శనివారం ఆయన ఏడీ మనోహర్‌తో కలిసి పశువైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. జేడీ మాట్లాడుతూ పశు వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని, మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

వర్ష బాధితులకు ఎంపీ రెడ్డెప్ప పరామర్శ



దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీ రెడ్డెప్ప

కుప్పంరూరల్: మండలంలో పలార్లపల్లెలో వర్ష బాధితులను శనివారం ఎంపీ రెడ్డెప్ప పరామర్శించారు. గురువారం గాలివానకు పలార్లపల్లెలో మురుగేష్, మరో ముగ్గురి ఇళ్లు దెబ్బతినగా, రోడ్డుకు ఇరువైపులా 20 చెట్ల వరకు నేలకూలాయి. ఒక చెట్టు కూలి పాఠశాల ప్రహరీ నేలకూలింది. ఈ ప్రాంతాలను ఎంపీ పరిశీలించారు. బాధితులకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు ఎంపీ చెప్పారు. మురుగేష్‌కు తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. పాఠశాల ప్రహరీ మరమ్మతులు చేయాలని డీఈఓకు ఫోన్‌లో సూచించారు. నేలకొరిగిన చెట్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మెన్లు మునస్వామి, హఫీజ్, నాయకులు గణపతి, అవినాష్,కుమ్మరేష్ తదితరులు ఉన్నారు.

గజరాజుల బీభత్సం



ధ్వంసమైన టమాట పంట

వి.కోట: మండలంలోని కస్తూరినగరంలో శుక్రవారం రాత్రి టమాటా తోటలపై 14 ఏనుగులు గుంపు విరుచుకుపడ్డాయి. కాపుకొచ్చిన టమాటా పంటను తొక్కి నాశనం చేశాయి. శనివారం ఉదయం పొలానికి వెళ్లిన రైతులు పంటలు ధ్వంసమై ఉండడం చూసి బావురుమన్నారు. అధికారులు పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ఏనుగులు పంటల పొలాలపై దాడి చేయకుండా అటవీశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సకల వసతులతో టిడ్కో ఇళ్లు

- 53,112 మందికి లబ్ధి
- ఒక్కొక్కరికి రూ.10లక్షల విలువైన గృహం
- టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ వెల్లడి



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్, పక్కన నాగభూషణం

పుంగనూరు: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 27 పట్టణాల్లో సకల వసతులతో టిడ్కో గృహాలు నిర్మించి 53,112 మంది కుటుంబాలకు లబ్ధి చేకూర్చారని టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ వెల్లడించారు. శనివారం పట్టణంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు హయాంలో ఇచ్చిన జీఓ నంబర్ 58ను ప్రభుత్వం రద్దు చేసిందని, లబ్ధిదారులు రూ.2.65 లక్షలు చెల్లించాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టిందన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద గృహనిర్మాణాల్లో మనరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. జగనన్న కాలనీల్లో సుమారు 30 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక మౌలిక వసతులతో టిడ్కో గృహాలను తీర్చిదిద్దినట్లు వివరించారు. గతంలో లబ్ధిదారులు దరావత్తుగా చెల్లించిన నగదును వాపస్ చేయనున్నట్లు వెల్లడించారు. పకడ్బందీగా రిజిస్ట్రేషన్లు చేసి మరీ లబ్ధిదారులకు గృహాలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎవరూ చేయనివిధంగా జగనన్నపాలనలో ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు నిర్మించడం ఓ రికార్డని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ జగనన్న మరో 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండేలా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్‌రెడ్డి, ఈఈ వెంకటముని, డీఈఈ బలరామయ్య పాల్గొన్నారు.